# చెత్త సమస్యకు చెక్




- గుమ్మడిదల మున్సిపాలిటీలో చెత్తాచెదారం తొలగించిన సిబ్బంది
- దోమల బాధ నివారించేందుకు ఫాగింగ్
- సమస్యలు పరిష్కరించడమే మా లక్ష్యం
- మున్సిపల్ కమిషనర్ దశరథ

4

తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జూన్ 30, 2025 | సంపుటి-1 సంచిక-200 పేజీలు- 13
The Largest Readers Local Digital Daily



## ఇక్కడ అక్రమమే.. సక్రమం!

సిరి ఫోకస్



**ఇంద్రేశంలో ఇదో దందా**

- అపార్టుమెంట్లకు భారీగా అనుమతులు ఇచ్చిన పంచాయితీ.?
- రికార్డుల్లో జీ ప్లస్ టూ గానే నమోదు
- నిద్రావస్థలో హెచ్ఎండీఏ
- సెట్ బ్యాక్‌లు లేకుండానే అపార్టుమెంట్లు
- అధికారుల పాలనలో భారీగా పర్మిషన్లు
- చక్రం తిప్పుతున్న చిన్నబాస్
- అభయహస్తంతో కాపాడుతున్న పెద్దబాస్లు.?
- ఎన్ని పర్మిషన్లు ఇచ్చారనేది భేతాళ ప్రశ్న
- జీ ప్లస్ ఫోర్ కి అధికారుల అండ
- రోడ్లమీదనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు
- పంచాయతీ లేఔట్లే సమస్యకు కారణం

ఇంద్రేశంలో అక్రమమంతా సక్రమంగా మారుతోంది. అపార్టుమెంట్లకు, వాణిజ్య సముదాయాలకు పర్మిషన్లు ఇవ్వాల్సిన హెచ్ఎండీఏ నిద్రవస్థలో ఉండటం, తనిఖీలేవి లేకపోవడం పంచాయతీలకు వరంలా మారింది. పంచాయతీ పాలకమండళ్లు ఉన్నప్పుడు ఇచ్చిన పర్మిషన్లు ఒకమాదిరిగా ఉండేవి. జీ ప్లస్ టూ వరకు పర్మిషన్లు ఇచ్చేవారు. అధికారుల ప్రత్యేక పాలన ప్రారంభం కావడంతో భారీగా అపార్టుమెంట్లకు పర్మిషన్లు జారీ చేసినట్టు ఆరోపణలున్నాయి. పంచాయతీరాజ్ శాఖ అధికారుల పర్యావేక్షణ లోపంతో ఇంద్రేశంలో జీ ప్లస్ ఫోర్. పై అంతస్తులను బిల్డర్లు నిర్మిస్తున్నారు. రింగురోడ్డుకు కూతవేటు దూరంలో ఉన్న ఇంద్రేశంలో అపార్టుమెంట్లు కట్టి ఫ్లాట్లను అమ్ముకోవడంకోసం బిల్డర్లు పోటీ పడుతున్నారు. సరిగ్గా ఈ డిమాండ్నే పంచాయతీరాజ్ శాఖ ద్వారా అధికారుల పాలనలో కొందరు సొమ్ము చేసుకున్నారు. సిరి పత్రికలో ఈ అక్రమాలపై వరుస కథనాలు వచ్చిన తరువాత స్పందించిన అధికారులు తూతూ మంత్రంగా ఒకట్రెండు అపార్టుమెంట్ల స్లాబ్ లకు నష్టం కల్గించారు. అసలు ఎన్ని అపార్టుమెంట్లు ఇక్కడ నిర్మాణం అయ్యాయనేది భేతాళ ప్రశ్నగా మారింది. అధికారుల వద్ద అనధికారికంగా లేక్క ఉన్నా అది బయటకు పొక్కనివ్వడం లేదు. అధికారుల స్వార్థం సామన్యుల పాలిట శాపంగా మారుతున్నది. ఇంద్రేశంలో అక్రమాలు సక్రమంగా మారుస్తున్న దందాపై సిరి-ఫోకస్ అందిస్తున్న కథనం...

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3 లో



## అడ్డగోలు నిర్మాణాలు అడ్డుకునేదెవరు?

- పర్మిషన్ లేకుండానే ప్రహరీ నిర్మాణం
- మద్దతు ఇస్తున్నది ఎవరో?
- పంచాయతీకి కూత వేట దూరంలో అక్రమ కట్టడాలు
- చర్యలెందుకు తీసుకోరని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో అక్రమంగా భారీ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుంది. ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మాణాలు సాగుతున్నా.. అధికారుల మౌనం వీడటం లేదు.. మూడు నెలలుగా పనులు జరుగుతుండగా గ్రామ పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు..

- గుమ్మడిదల రూరల్, (సిరి న్యూస్)

2

## భళా.. మెగా జాబ్ మేళా

### నిరుద్యోగుల నుంచి విశేష స్పందన

- 500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు
- రెండు వేల మంది రిజిస్ట్రేషన్
- వెయ్యి మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం
- నిరుద్యోగంలేని నర్సాపూర్‌గా మారుస్తా
- కాంగ్రెస్ నేత ఆవుల రాజిరెడ్డి

5



## అతడే ఒక సైన్యం

- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకే అందాలి..
- సాధారణ వ్యక్తిగా బస్సు ఎక్కుతాడు.. సామాన్యుడిలా సైకిల్ తొక్కుతాడు..
- సంవత్సర కాలంలో తన మార్క్ పరిపాలన
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌పై సిరి ప్రత్యేక కథనం

7



# అడ్డగోలు నిర్మాణాలు

## అడ్డుకునేదెవరు?





- పర్మిషన్ లేకుండానే ప్రహరీ నిర్మాణం
- మద్దతు ఇస్తున్నది ఎవరో?
- పంచాయతీకి కూత వేట దూరంలో అక్రమ కట్టడాలు
- చర్యలెందుకు తీసుకోరని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు





**గుమ్మడిదల రూరల్, జూన్ 29 (సిరి న్యూస్):** ఎవరి అండదండాలతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్తుల విమర్శిస్తున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అడ్డుకునే వారు లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో భారీ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుంది. ఎలాంటి పర్మిషన్ లేకుండా భారీ ప్రహరీ గోడ పనులు జరుగుతున్నాయి. అధికారుల మౌనం వెనుక అసలు రహస్యం ఏమిటో తెలియాల్సి ఉంది భారీ గోడ నిర్మాణం జరుగుతున్న అధికారులు మాత్రం తమకు ఏమో తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామంలో వినిపిస్తున్నాయి. ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారికి తెలుపగా ప్రహరీ గోడ నిర్మాణం కి ఎటువంటి అనుమతులు అవసరం లేదని తెలుపగా గ్రామస్తులు పై అధికారి ఎంపిఓకి గ్రామస్తుల తెలుపగా ప్రహరీ గోడ నిర్మాణ స్థలానికి చేరుకొని ప్రహరి గోడ నిర్మిస్తున్న వారికి గ్రామపంచాయతీ నుండి నోటీసులు జారీ చేస్తామని గ్రామంలోని పట్టా భూమిలో అయినా అసెంబ్ భూమిలో అయినా పరంపోవులు అయినా ఎటువంటి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టిన వాటికి గ్రామపంచాయతీ నుండి పర్మిషన్ తీసుకోవాలి. అలా తీసుకోకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టిన భూ యాజమానికి పంచాయతీ కార్యాలయం నుండి నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రవారి కూడా నిర్మాణం పూర్తి స్థాయికి వచ్చినప్పటికీ ఏ ఒక్క రోజు కూడా ఆ ప్రహరీ గోడ నిర్మాణం పనులు మాత్రం ఆగడం లేదు. అధికారులు మాత్రం తమకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వెలువడుతున్నాయి. మూడు నెలల క్రితం గోడ నిర్మాణం పనులు జరుగుతుండగా గ్రామ పంచాయతీ అధికారి కి గ్రామస్తులు తెలిపిన పట్టించుకోలేదని గ్రామస్తుల ఆరోపణలు చేస్తున్నారు.







సిరి ఫోకస్

# ఇక్కడ అక్రమమే.. సక్రమం!

## ఇంద్రేశంలో ఇదో దందా

- అపార్టుమెంట్లకు భారీగా అనుమతులు ఇచ్చిన పంచాయితీ.?
- రికార్డుల్లో జీ ప్లస్ టూ గానే నమోదు
- నిద్రావస్థలో హెచ్ఎండీఏ
- సెట్ బ్యాక్‌లు లేకుండానే అపార్టుమెంట్లు
- అధికారుల పాలనలో భారీగా పర్మిషన్లు
- చక్రం తిప్పుతున్న చిన్నబాస్
- అభయహస్తంతో కాపాడుతున్న పెద్దబాస్లు.?
- ఎన్ని పర్మిషన్లు ఇచ్చారనేది భేతాళ ప్రశ్న
- జీ ప్లస్ ఫోర్ కి అధికారుల అండ
- రోడ్లమీదనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు
- పంచాయతీ లేఔట్లే సమస్యకు కారణం

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) ఇంద్రేశంలో అక్రమమంతా సక్రమంగా మారుతోంది. అపార్టుమెంట్లకు, వాణిజ్య సముదాయాలకు పర్మిషన్లు ఇవ్వాల్సిన హెచ్ఎండీఏ నిద్రవస్థలో ఉండటం, తనిఖీలేవి లేకపోవడం పంచాయతీలకు వరంలా మారింది. పంచాయతీ పాలకమండళ్లు ఉన్నప్పుడు ఇచ్చిన పర్మిషన్లు ఒకమాదిరిగా ఉండేవి. జీ ప్లస్ టూ వరకు పర్మిషన్లు ఇచ్చేవారు. అధికారుల ప్రత్యేక పాలన ప్రారంభం కావడంతో భారీగా అపార్టుమెంట్లకు పర్మిషన్లు జారీ చేసినట్లు ఆరోపణలున్నాయి. పంచాయతీరాజ్ శాఖ అధికారుల పర్యావేక్షణ లోపంతో ఇంద్రేశంలో జీ ప్లస్ ఫోర్. పై అంతస్తులను బిల్డర్లు నిర్మిస్తున్నారు. రింగురోడ్డుకు కూతవేటు దూరంలో ఉన్న ఇంద్రేశంలో అపార్టుమెంట్లు కట్టి ఫ్లాట్లను అమ్ముకోవడంకోసం బిల్డర్లు పోటీ పడుతున్నారు. సరిగ్గా ఈ డిమాండ్నే పంచాయతీరాజ్ శాఖ ద్వారా అధికారుల పాలనలో కొందరు సొమ్ము చేసుకున్నారు. జీ ప్లస్ టూ పర్మిషన్ తరువాత వేస్తున్న ప్రతి అంతస్తుకు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. సిరి పత్రికలో ఈ అక్రమాలపై వరుస కథనాలు వచ్చిన తరువాత స్పందించిన అధికారులు తూతూ మంత్రంగా ఒకట్రేండు అపార్టుమెంట్ల స్లాబ్ లకు నష్టం కల్గించారు. అసలు ఎన్ని అపార్టుమెంట్లు ఇక్కడ నిర్మాణం అయ్యాయనేది భేతాళ ప్రశ్నగా మారింది. పంచాయతీ లేఔట్లు వేయడంతోనే ఇరుకిరుకు రోడ్లు మిగిలాయి. వాటికి ఆనుకొని సెట్బ్యాక్లు లేకుండా అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారు. పైగా ట్రాన్స్ ఫార్మర్లు కూడా రోడ్డుపైనే ఏర్పాటు చేస్తున్నారు. ఈ బిల్డర్ల వద్ద అపార్టుమెంట్లు కొన్న ప్రజలకు కనీస సౌకర్యాలు కరువవుతాయి. అధికారుల స్వార్థం సామన్యుల పాలిట శాపంగా మారుతున్నది. అసలు ఇంద్రేశంలో పర్మిషన్లకు మించి అదనంగా కట్టిన అపార్టుమెంట్లు ఎన్ని అనేది భేతాళ ప్రశ్నగా మారింది. అధికారుల వద్ద అనధికారికంగా లేక్క ఉన్నా అది బయటకు పొక్కనివ్వడం లేదు. ఇంద్రేశంలో అక్రమాలు సక్రమంగా మారుస్తున్న దందాపై సిరి-ఫోకస్ అందిస్తున్న కథనం...

## తూతూ మంత్రపు కూల్చివేతలు..

ఇంద్రేశంలో అక్రమ కట్టడాలు, అపార్టుమెంట్లు అని ఆరోపణలు రాగానే జిల్లా అధికారుల స్పందించి ఇస్తున్న అదేశాలు అమల్లో విఫలం అవుతున్నాయి. అధికారుల ఆదేశాల మేరకు ఒకట్రెండు స్లాబ్ లను కూల్చి మమ అనిపిస్తున్నారు. కల్చివేతలకు గురైన అపార్టుమెంట్లన్నీ ప్రారంభమై, అమ్ముడుపోయి కుటుంబాలు సెటిల్ కావడం విశేషం. కూల్చివేతలు ప్రహాసనంగా మారాయి. సెట్ బ్యాక్‌ల సంగతిని పట్టించుకునే నాథుడే లేడు. ఇలా సెట్ బ్యాక్‌లకు స్థలం వదలకపోవడం వల్లనే బిల్డర్లకు ప్రతి అంతస్తులకు ఒకటికి మించి డబుల్ బెడ్రూం స్థలం కలిసొస్తుంది. ఒక్క డబుల్ బెడ్రూం అన్న అరకోటి లాభం. ఇలా లాభాలుండటంతోనే ఈ అక్రమ నిర్మాణాలకు, దండుగలకు బిల్డర్లు సిద్ధపడుతున్నారు. ఆల్ ఇన్ వన్ ప్యాకేజీలో భాగంగా చిన్నబాస్ అన్ని వ్యవస్థలను తనే సెట్ చేస్తాడనే ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్న జిల్లా స్థాయి అధికారులు ఇంద్రేశం వ్యవహారంలో కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఎన్ని అపార్టుమెంట్లు నిర్మాణం అయ్యాయో లెక్కతేల్చడం లేదు. విచారణలు చేసిన తూతూ మంత్రంగానే ఉంటున్నాయి. కొందరు అధికారులు నిజాయితీగా రిపోర్టులు ఇచ్చిన కొన్ని శక్తులు ఆ రిపోర్టులపై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్నాయని తెలుస్తున్నది. చిన్నబాస్ను కాపాడుతున్న అదృశ్య హస్తం ఎవరిదనేది తేలాల్సి ఉంది. ఇప్పుడు ఇంద్రేశం పంచాయతీలో ఒక రోడ్లన్ని కుంచించుకొని పోయాయి. వాహనాలు ప్రయాణించే సౌకర్యము లేదు. రోడ్డుపైనే ట్రాన్స్ ఫార్మర్లు పెట్టిన అడిగే నాధుడు లేడు. ఇప్పటికైన జిల్లా అధికారుల ఇంద్రేశంలో ఏమి జరిగింది.? అనేది విచారణ చేయాల్సిన అవసరం ఉంది.





## త్వరలో మున్సిపాలిటీలోకి...

ఇంద్రేశం గ్రామాన్ని ఇప్పుడు మున్సిపాలిటీగా మార్చబోతున్నారు. అస్తవ్యస్థంగా మారిన ఇంద్రేశం మున్సిపాలిటీగా మారిన సమస్యలు అధికంగానే స్వాగతం పలుకుతాయి. ఇరుకిరుకు రోడ్లు, అస్తవ్యస్థంగా మారిన డ్రైనేజీలతో సమస్యలు పేరుకుని పోతున్నాయి. కేవలం పర్మిషన్లు ఇవ్వడం, సొమ్ము చేసుకోవడంపైనే పంచాయతీలు దృష్టిపెట్టడంతో బిల్డర్లు, వెంచర్ల యజమానులు కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఎలక్ట్రికల్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు రోడ్లపైనే వేశారు. వాటితో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అనేక కాలనీలకు తాగునీరు నేటికి అందని ద్రాక్షగా మారింది. కాలనీల్లో పారిశుధ్యం అంతంతగానే ఉంది. కాలనీల్లో రోడ్లు లేవు. గుంతల్లో ప్రయాణాలు సాధారణం. అధికారుల స్వార్థంతో ఒక మురికి కూపంగా ఇంద్రేశం మారింది. ఇప్పుడు మున్సిపల్ గా మారినా అక్కడ అధికారుల పాలనే ఉండటంతో పెనం లోంచి పొయ్యిలో పడ్డట్టుగా ఉండబోతుంది.


మున్సిపాలిటీలో సమస్యల తిష్ట..





# చెత్త సమస్యకు చెక్!

## సిరి కథనానికి కదిలిన యంత్రాంగం

- గుమ్మడిదల మున్సిపాలిటీలో చెత్తాచెదారం తొలగించిన సిబ్బంది
- దోమల బాధ నివారించేందుకు ఫాగింగ్
- సమస్యలు పరిష్కరించడమే మా లక్ష్యం
- మున్సిపల్ కమిషనర్ దశరథ

**గుమ్మడిదల, సిరి న్యూస్ :** మున్సిపాలిటీలో సమస్యల తిష్ట అనే కథనాన్ని సిరి దినపత్రికలలో ప్రచురించడంతో గుమ్మడిదల మున్సిపల్ శాఖ అధికారులు స్పందించారు. గ్రామంలోని ప్రధాన రోడ్ల గుండా ఉన్న చెత్తాచెదారాన్ని ఆదివారం మున్సిపల్ సిబ్బంది చేత తొలగించారు. నిత్యం మున్సిపల్ పరిధిలో ఉన్న గ్రామాలలోని చెత్తను సేకరించడానికి ఉదయం ట్రాక్టర్లు, ఆటోల రూపంలో సిబ్బంది వస్తున్నప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ పోగు చేస్తున్నారు. దీనితో దోమలు పెరిగి ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారే అవకాశం ఉన్నందున ఈ విషయంలో తమ వంతు బాధ్యత గుర్తించి చెత్త బండి లోనే చెత్తను వేసే విధంగా ప్రతి ఒక్కరు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎవరు వచ్చి చేస్తారని కాదు తమ చెత్తను బండిలో వేయడం మా బాధ్యతగా అనుకొని చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వర్షాకాలం కావడం వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలుగా గ్రామాలలో శానిటేషన్ పైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కార మార్గం చూపుతామని మున్సిపల్ శాఖ అధికారులు తెలిపారు.

### సిరి కథనానికి స్పందన పలువురి అభినందనలు

మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యల పైన సిరి కథనంలో వచ్చిన కథనానికి మున్సిపల్ శాఖ అధికారులు స్పందించడం తోపాటు కథనాన్ని కి పలువురు అభినందించారు. గ్రామాలలో ఉన్న సమస్యలను తీసుకువచ్చి పరిష్కారం చూపినందుకు సిరి దినపత్రికలను అభినందించారు. మరిన్ని మంచి మంచి కథనాలను అందించాలని వారు కోరారు.










### మున్సిపల్ పరిధిలోని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం మున్సిపల్ కమిషనర్ దశరథ

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం, దోమడుగు, బొంతపల్లి, వీరన్న గూడెంతో పాటు గుమ్మడిదల గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ దశరథ తెలిపారు. ప్రతి ఒక్కరూ చెత్త బండి లోని చెత్తను వేయాలని సూచించారు. పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు వారి సమయాన్ని బట్టి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని తెలిపారు. అలా వేయడం మూలాన చాలామందికి ఇబ్బందులు వస్తున్నాయని చెత్త బండి లోనే చెత్తను వేయాలని ఆయన కోరారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి చెత్త వేయడం నిషేధమనే బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చిన్న సమస్యలపై వెంటనే స్పందించడంతోపాటు పరిష్కారం చూపుతామని ఏవైనా పెద్ద సమస్యలు ఉంటే ఉన్నత స్థాయి అధికారుల సమాచారం అందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# భళా.. మెగా జాబ్ మేళా

## నిరుద్యోగుల నుంచి విశేష స్పందన



- **500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు**
- **రెండు వేల మంది రిజిస్ట్రేషన్**
- **వెయ్యి మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం**
- **నిరుద్యోగంలేని నర్సాపూర్‌గా మారుస్తా**
- **కాంగ్రెస్ నేత ఆవుల రాజిరెడ్డి**



నర్సాపూర్ లో రాజిరెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషకరం చుట్టు ప్రక్కల గ్రామాల యువతీ యువకులు ఈ జాబ్ మేళా పాల్గొన్నారు నేను మూడు కంపెనీలలో ఇంటర్వ్యూ ఇచ్చాను ఒక కంపెనీ వారు ఫోన్ చేస్తా అని చెప్పారు టాటా కంపెనీ ఇంటర్వ్యూ చేశారు కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ చేస్తావా అని అడిగారు శాలరీ 15 వేల నుంచి 17 వేలు ఉంటుందని అన్నారు

**-నిరుద్యోగి వెల్దుర్తి మండలం**



జాబ్ మేళా అని మేము సూరారం నుండి వచ్చాము కానీ ఇక్కడ కంపెనీల వారు మామూలుగా ఇంటర్వ్యూ చేసి మా యొక్క రెస్యూమ్ తీసుకొని ఎంట్రీ చేసుకున్నారు నేను యాక్సిస్ బ్యాంక్ లో ఇంటర్వ్యూ ఇచ్చాను వారు మరో రెండు రౌండ్ల ఇంటర్వ్యూ ఉంటది ఫోన్ చేసినప్పుడు రావాలి అని చెప్పారు.- **శ్రావణి సూరారం**

**నర్సాపూర్, జూన్ 29(సిరిన్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన జాబ్ మెళాకు నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాల నుంచి సైతం నిరుద్యోగులైన యువతీ యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 1000మంది యువతకు ఉద్యోగావకాశం కల్పించడం లక్ష్యంగా ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో 2వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దాదాపు 60 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. కాగ్నిజెంట్, టెక్ మహింద్రాతో పాటు వివిధ కంపెనీలు ఉద్యోగులను ఎంపిక చేసుకున్నాయి. 500 మంది నిరుద్యోగులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులు ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. మూడు నాలుగు రోజుల్లో మరో వెయ్యిమందికి ఉద్యోగ పత్రాలు అందించనున్నారు. నిరుద్యోగ యువతకు ఉచిత రిజిస్ట్రేషన్‌తో పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పించడం పట్ల ఉద్యోగాల కోసం వచ్చిన యువతీ యువకులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత లేని నర్సాపూర్ తన ధ్యేయమని నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. రాబోయే మూడున్నరేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా 20వేల ఉద్యోగాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.









# దోపిడీ,అణచివేత పోవాలంటే ఎర్రజెండా రావాలి




- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 29 (సిరి న్యూస్) :** సమాజంలో దోపిడీ అణచివేత పోవాలన్నా సమ సమాజం రావాలన్నా అది కేవలం మార్క్సిస్టు సిద్ధాంతం ద్వారానే సాధ్యమని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు సంగారెడ్డిలో మూడవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. సోషలిస్టు దేశాలలో మార్క్సిజం ఆధారంగా ఆకలి, దారిద్రం, దోపిడీ, అణిచివేత లేకుండా వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రంగాలలో మిగతా దేశాల కన్నా సోషలిస్టు దేశాలలో మంచి పరిపాలన అందుతుందన్నారు. మహిళల హక్కులు పూర్తిగా రక్షించబడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కులాల పేరిట, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించి కార్పొరేట్లకు, యాజమాన్య వర్గాలకు వత్తాసు పలికే విధంగా పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఊగిసలాడుతుందన్నారు. హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా పేదల భూములు బలవంతంగా గుంజు కుంటున్నారని విమర్శించారు. ప్రజలందరూ వాస్తవాలను గ్రహించి భవిష్యత్తులో పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మల్లేశం, మాణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి మంత్రి పరామర్శ



**వట్‌పల్లి, జూన్ 29 (సిరిన్యూస్) :** అందోల్ నియోజ క వ ర్గంలోని వట్ పల్లి మండల్మే డి కుంద గ్రామంలో మాజీ సర్పంచ్ కుమారుడు తలారి సురేష్ చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని ప రామ ర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చాడు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు, సంగారెడ్డి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పెద్దపట్ల వినయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ జోషీ, ఎన్ఎస్ యు ఐ అందోల్ నియోజకవర్గం అధ్యక్షులు సయ్యద్ ఖాజా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

- విగ్రహ దాత పట్లొల్ల రాఘవరెడ్డి



**ఆందోల్, జూన్ 29 (సిరి న్యూస్):** ఆందోల్ మండల పరిధిలోని రోళ్ళ పాడ్ గ్రామంలో జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ పట్లొల్ల రాఘవరెడ్డి విగ్రహ దాతగా ముందుకు రావడంతో విగ్రహ ఆవిష్కరణ చేశాడు. మంచన్పల్లి , చింతకుంట మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా పద్మానాభ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు, అంతే కాకుండ కళాకారులతో ఆట పాటతో జరిపించారు. ఈ కార్యక్రమంలోపట్లొల్ల రాఘవరెడ్డి, పట్లొల్ల రాజశేఖర్ రెడ్డి, పట్లొల మధుసూదన్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, చుట్టకుల నారాయణ, పట్లొల్ల ధనుంజయ రెడ్డి, పీట్ల గోవర్దన్, కలాలి ప్రభాకర్ గౌడ్, కాలాలి శ్రీశైలం గౌడ్, అంతే కాకుండా జై భీమ్ యువజన సంఘం నాయకులు పైతార ప్రవీణ్, బేగారి లింగం, గంగరపు నాగరాజు, సాటిక ఆనందం, పెద్దింటి బలయ్య, పెద్దింటి నరేష్, చింతకుంట కిషోర్, పెద్దింటి లక్ష్మణ్, బెగరి రాజు, నీరుడి సంపత్, సాటికే మోహన్, పెద్దింటి దుర్గేష్, పాల్వంచ రాజు, పైతర యోగ్గి, పైతార బాగయ్య, బెగారి క్రిష్ణ, చింతకుంట నర్సింలు, గంగారపు లక్ష్మణ్, బేగరి వంశీ, పెద్దింటి శివ కిషోర్ , ప్రకాష్, బెగరీ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణకు వచ్చిన గ్రామ పెద్దలకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులందరికీ అన్నప్రసాద కార్యక్రమం కూడా జరిపించడం జరిగింది.




# మనికి బాత్ కార్యక్రమం

**అమీన్ పూర్, జూన్ 29 (సిరిన్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గుడ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో మనకి బాత్ కార్యక్రమం వీక్షించడం జరిగింది, ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ ప్రతినెల 4వ ఆదివారం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ భారత ప్రజలను ఉద్దేశించి నిర్వహించె మనికి బాత్ కార్యక్రమాన్ని అమీన్పూర్ బిజెపి నాయకులు కార్యకర్తలు వీక్షించారు, ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగ నిలిపెందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ 24 గంటలు 365 రోజులు నిరంతరం శ్రమిస్తూన్నారని, ఈరోజు ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తూన్నారని భారతదేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు సముద్ర రాకేష్, ప్రధాన కార్యదర్శి నల్లగొని రాజ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీధర్ రెడ్డి, నాయకోటి మహేందర్, శక్తి కేంద్రం ఇన్చార్జులు శ్రీనివాస్ రెడ్డి, కుమార్ గౌడ్, అడివయ్య, తదితర భారతీయ జనతా పార్టీ యువమోర్చా మరియు వివిధ శాఖల నాయకులు కార్యకర్తలు కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు.

# భూ తగాదాల్లో ఘర్షణ

- ఒకరి మృతి.. ఇంకొకరి పరిస్థితి విషమం

**నారాయణఖేడ్, జూన్ 29 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల్ ఖాజాపూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భూమి వివాదంలో తమ్ముని స్నేహితుని అన్నలు చంపిన సంఘటన. సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ లో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వరాల ప్రకారం.. సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ముల కొడుకులైన అన్న కుమారులు పండరి , హనుమంతు చిన్నాయన కుమారుడైన రమేష్ భూమి కోసం అన్నదమ్ముల కుమారులు కొన్ని సంవత్సరాల నుండి కక్షలు పెంచు కొన్నారు. ఈ విషయమై గ్రామంలో పలు మార్లు పంచాయతీలు చెప్పినా వీరిలో మార్పు రాలేదు. గ్రామంలో ఏ పంచాయతీ జరిగిన మృతుడు జైపాల్ ను పిలిచి మాట్లాడుకునేవారు. దీంతో పండరి, హనుమంతు, మృతుడు జైపాల్ పై కక్ష పెంచు కొని కాక కుమారుడైన రమేష్ వెంబడి తిరిగి అతనికి సపోర్ట్ చేస్తున్నాడని కక్షతో రమేష్, జైపాల్ ఆదివారం మధ్యాహ్నం బైకుపై పొలానికి వెళ్ళగా అక్కడే కాపు కాస్తున్న పెద్ద నాయన కుమారులు అదే అదును చూసుకొని జైపాల్ రమేష్‌లపై పండరి, హనుమంతులు గొడలితో ముకుమ్మడిగా దాడి చేయడంతో జైపాల్ అక్కడికి అక్కడే మృతి చెందగా రమేష్ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా 108 వాహనంలో నారాయణ ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో అక్కడినుండి హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. దీంతో గ్రా మంలో విషాద ఛాయలు హలుముకున్నాయి.మృతుడు జైపాల్ కు భార్య ఇద్దరు కుమారులు 10 ,12 సంవత్సరాలు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన రమేష్‌కు భార్య ఒక కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలానికి సిర్గాపూర్ పోలీసులు చేరుకొని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి డెడ్ బాడీనీ నారాయణఖేడ్ మార్చురీకి తరలించారు.పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# పేకాటరాయుళ్ళ అరెస్ట్

- రూ. 19210లు, సెల్ ఫోన్లు సీజ్



**ఝరాసంగం జూన్ 29 (సిరి న్యూస్) :** జిల్లాలో నిషేధిత జూదం ఆటలను అరికట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్న పోలీసులకు అడపాదడపా పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్ళు పట్టుబడుతూనే ఉన్నారు. ఇలాంటి సంఘటననే ఆదివారం ఝరాసంగం మండల పరిధిలోని తుమ్మన్‌పల్లి గ్రామశివారులో గల ఓ ఫాంహౌజ్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబందించిన వివరాలు స్థానిక ఎస్ఐ టి.నరేష్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. నమ్మదగిని సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశామన్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతన్న పది మంది నిందితులు నిసార్ అహ్మద్, జాఫర్ ,వెంకట్‌రెడ్డి,శివకుమార్,బసిరెడ్డి,జైపాల్‌రెడ్డి,కిష్టారెడ్డి,రాంరెడ్డి, వీరారెడ్డి,శ్రీనివాస్ పట్టుబడ్డారు.వారి నుండి 19210 రూపాయల నగదు, పేకాట ముక్కలు,10 సెల్‌ఫోన్లు సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# అతడే ఒక సైన్యం



- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకే అందాలి
- మెరుగైన విద్యా, వైద్యం అందించాలన్నదే లక్ష్యం
- సాధారణ వ్యక్తిగా బస్సు ఎక్కుతాడు... సామాన్యుడిలా సైకిల్ తొక్కుతాడు
- సంవత్సర కాల పరిపాలనలో తన మార్క్ సాధించుకుంటూ తనకు తానే సాటి అంటున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌పై సిరి ప్రత్యేక కథనం



**మెదక్ ప్రతినిధి, జూన్ 29(సిరి న్యూస్) :** సంవత్సర కాలంగా పాలనలో తనదైన శైలితో ఎప్పటికప్పుడు జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ అలుపెరగని బాటసారిగా ముందుకు సాగుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేటికీ ఛార్జ్ తీసుకొని ఒక సంవత్సరం పూర్తయింది. అప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వ పరిధిలో 280 రోజులలో సుమారుగా 255 రోజులపాటు క్షేత్రస్థాయి పర్యటనలతో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, మహిళా సాధికారత తదితర రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు చేస్తున్న కృషికి



జిల్లావాసులు ఫిదా అవుతున్నారు. రైతన్నలను ప్రత్యక్షంగా కలిసి వారి సాధకబాధలు తెలుసుకొని వ్యవసాయ స్థితిగతులకు అనుగుణంగా వారికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందజేయడంతో పాటు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించి అన్నదాతలకు ఆసరాగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు హాస్టల్లో పౌష్టికాహారాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టి విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టి విద్యా నైపుణ్యాలు పెంచే దిశగా కృషి చేస్తూ 562 అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు నియమించి నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడానికి గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని జిల్లాలో అమలు చేశారు. మరో పక్క ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన సేవలు అందేలా అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు ప్రభుత్వ ఆసుపత్రులలో సిసిటివిలను ఏర్పాటు చేసి మెరుగైన సేవలను అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. మహాలక్ష్మి పథకం అమలు తీరును స్వయంగా పర్యవేక్షించేందుకు కలెక్టర్ దంపతులు టికెట్ కొనుగోలు చేసి బస్సులో సాధారణ ప్రయాణికుల్లాగా ప్రయాణం చేసి జనంతో మమేకం అయ్యారు. కాలుష్య నివారణకు ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. ఆదివారాల్లో కూడా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అత్యంత చేరువ చేయాలనే ఉద్దేశంతో సైకిల్ పై కూడా విస్తృత పర్యటన నిర్వహించి ప్రజల్లో మమేకమై జిల్లా ప్రగతి, అభివృద్ధి సంక్షేమంపై నిరంతరం కృషి చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల అవసరాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని వాటి పరిష్కార దిశగా పనిచేయాలని సూచిస్తూ తాను కూడా నిత్యం జిల్లా ప్రజలతో మమేకమై జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కలెక్టర్ పనితీరు ప్రజలను ఆకట్టుకుంది.<t



# అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

- అధికారుల తీరుపై మండిపాటు
- అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

**మనోహరాబాద్, జూన్ 29 (సిరి న్యూస్) :** మనోహరాబాద్ మండలంలోని కాలకల్, కొండాపూర్, ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక వాడల్లో అక్రమంగా రాత్రింబవళ్లు మట్టి రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. మట్టి అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై స్వయానా జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకొని అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలని కోరుతున్నారు. ఆదివారం కొండాపూర్ శివారులో ఉన్న సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపురం పారిశ్రామిక వాడ నుండి కొండాపూర్ పారిశ్రామిక వాడకు అక్రమంగా టిప్పర్ల ద్వారా మట్టి రవాణా నిర్వహిస్తున్నారు. కొండాపూర్ గ్రామం నడిబొడ్డు నుండి ఈ అక్రమ మట్టి రవాణా జరగడంతో దుమ్ము దూళి ఇండ్లలోకి చేరి ఇబ్బందిగా మారిందని ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామస్తులు అక్రమ మట్టి రవాణా చేస్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చిన తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా అధికారులకు కమిషనర్ రూపంలో బహుమతుల రూపంలో నయానో భయానో ముట్టుతుంది కాబట్టే పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి వచ్చే రోడ్డు ధ్వంసం అయినా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఇదిలా ఉండగా కొంతమంది మట్టి రవాణా చేయడానికి జిల్లా స్థాయి అధికారుల నుండి అనుమతులు తీసుకొని అక్రమంగా మేడ్చల్ ప్రాంతానికి మట్టి రవాణా చేస్తున్నారని పలువురు తెలిపారు. ఈ అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు తెలిపారు.

## ప్రారంభం కానున్న
# బోనాల జాతరలు



**మనోహరాబాద్, జూన్ 29 (సిరి న్యూస్) :** ఆషాడమాసం ప్రారంభం కావడంతో మండలంలోని పలు గ్రామాలలో నెల రోజులపాటు బోనాల జాతరలు నిర్వహించడానికి ఆయా గ్రామాల ప్రజలు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ ముఖ్య నాయకుడు డాక్టర్ పెంటయ్య అధ్యక్షతనలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జులై 17న గ్రామంలో మహంకాళి జాతర తోపాటు బోనాల ఊరేగింపు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు సంజీవ, శేఖర్ రెడ్డి, నాయకులు ఎలక్షన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, సత్యనారాయణ ముదిరాజ్, పద్మయ్య, రామ్ రెడ్డి, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బడిలో నీటి కష్టాలు.



- తాగు నీటికి విద్యార్థుల అవస్థలు
- నల్లవల్లి ఉన్నత పాఠశాలలో సమస్యల తిష్ట..
- పనిచేయని రెండు బోర్లు
- మధ్యాహ్నం భోజనానికి నీటి కొరత
- మరుగుదొడ్ల వాడే పరిస్థితి లేక ఇక్కడ్లు

**గుమ్మడిదల రూరల్ జూన్ 29 (సిరిన్యూస్) :** గుమ్మడిదల మండల పరిధి లో ని నల్లవల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తీవ్ర మంచి నీటి ఎద్దడి ఏర్పడడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో ఉన్న రెండు బోర్లు పనిచేయకపోవడంతో నీటి కొరత ఏర్పడింది. నీరు లేకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత చేతులు కడుక్కోవడానికి మంచినీళ్లు లేక పోవడంతో ఇంటి దగ్గర నుండి వాటర్ బాటిల్ లో తీసుకొచ్చి చేతులు కడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బాలురు బాలికలు మరుగుదొడ్లు ఉపయోగించాలంటే కూడా నీళ్లు లేక దుర్గంధమైన వాసన వస్తుందని పిల్లలు వాపోయారు. నీళ్లు లేక మరుగుదొడ్లను వాడే పరిస్థితి లేక మూసివేయాల్సిన పరిస్థితి వచ్చింది. నల్లవల్లి పాఠశాల ఆవరణం ఎంతో విశాలంగా ఉంటుంది. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని నిరుపయోగంగా ఉన్న బోరును మరమ్మత్తులు చేయించి విద్యార్థులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.





## ఏడుపాయల వద్ద
# ఘోర రోడ్డుప్రమాదం

- మైనర్ బాలిక మృతి, ముగ్గురికి గాయాలు

**పాపన్నపేట, జూన్ 29 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా ఏడుపాయల నాగుసానిపల్లి శ్రీ వన దుర్గ భవాని ఆలయ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మైనర్ బాలిక మృతి చెందగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. అతి వేగంగా ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొని బోల్తా పడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్, బేగంపేటకు చెందిన 17 ఏళ్ల కొత్తూరి ప్రతిమా ఇంటర్ పూర్తి చేసింది. ఫతేనగర్‌కు చెందిన 17 ఏళ్ల గొల్ల చింటూ అనే మైనర్ యువకుడు కొంతకాలంగా ప్రతిమను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ విషయంలో ప్రతిమ కుటుంబ సభ్యులు చింటూను పలుమార్లు మందలించినా, అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. శనివారం ప్రతిమ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్ళింది. చింటూ, అతని స్నేహితులు మనోహర్, శివ కుమార్‌లతో కలిసి ఇన్నోవా కారులో ఏడుపాయలకు బయలుదేరారు. చింటూ కారు నడుపుతుండగా, ప్రతిమతో పాటు మిగిలినవారు వెనుక కూర్చున్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఆకలి వేస్తుందని భోజనం చేయడానికి పోతంశెట్టిపల్లి వైపు వెళ్తుండగా, ఏడుపాయల్లో బస్టాండ్ సమీపంలోకి రాగానే కారు అతి వేగంగా డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రతిమా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. చింటూ, మనోహర్, శివకుమార్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. తన కూతురి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని మృత్తిరాలు ప్రతిమ తండ్రి అంజయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతికి కారణమైన వారిపై పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# అన్ని వార్డుల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డుల సౌకర్యాలు కల్పించాలి

• మెదక్ సిటిజన్ ఫోరం సభ్యుల డిమాండ్

**మెదక్ టౌన్ జూన్ 29 (సిరి న్యూస్)** :మెదక్ పట్టణంలోని అన్ని నివాస ప్రాంతాలలో డ్రైనేజీ, సీసీ రోడ్లు సౌకర్యాలు కల్పించాలని మెదక్ సిటిజన్స్ ఫోరం సభ్యులు ఆదివారం డిమాండ్ చేశారు. పట్టణంలోని వివిధ వార్డులను సందర్శించిన సభ్యులు ఈశ్వర్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన ఇంటి ముందే గుంతలు తవ్వుకొని, మురుగు నీటిని నిలువ చేసుకోవడం వల్ల ఈ వర్షాకాలంలో వర్షం యొక్క నీటి మూలంగా మురుగు నీరు అంతా రోడ్లపై ప్రవహించడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీలో విపరీతంగా దోమలు తయారవుతున్న అన్నారు. అధిక వర్షాల వల్ల గతంలో మెదక్ పట్టణంలోని పలు కాలనీలలో నీరు చేరాయని ముందస్తు చర్యలు చేపట్టాలని గుర్తు చేశారు. కొత్త కాలనీలలో సిసి రోడ్లు, పార్కులు ఏర్పాటు చేసి పిల్లలు ఆడుకోవడానికి కావలసిన పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పలు వార్డులలో పందులు సంచరించడం వల్ల వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయన్నారు. పిల్లి కోటలులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ నివాసములలో సీసీ రోడ్లు,మిషన్ భగీరథ నీరు, విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలన్నారు. బస్తి దవాఖనలో కనీస మౌలిక సదుపాయాలైన మంచి నీరు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే బస్తీ దవాఖనకు నీటి సరఫరాను, డ్రైనేజ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలో విపరీతమైన కోతుల బెడద మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంట్లో నుంచి బయటకు రావాలన్నా భయపడుతున్నారని తెలిపారు. ప్రజలను కోతుల నుండి రక్షించాలని మెదక్ సిటిజన్స్ ఫోరం సభ్యులు కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి ,ఆనందం, నరసింహులు గౌడ్ ,దశరథం, బాలేష్ గౌడ్, సామ్యూల్, దయాసాగర్ ,బొందుగుల నాగరాజు కోరారు.



# మీడియాపై దాడి అమానుషం

• కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**చేగుంట జూన్ 29 (సిరి న్యూస్)** :మీడియాపై దాడి అమానుషమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు, వడ్ల నవీన్ కుమార్ అన్నారు.. ఈసందర్భంగా చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ... రాష్టంలో పత్రికా,ఆఫీసు ల పైన,మీడియా సంస్థల,కార్యాలయాల పైన,దాడి చేసి మీడియా గొంతు నొక్కి వారిని భయబ్రాంతులకు గురిచేయాలని భారత రాష్ట్ర సమితి, నేతల ప్రయత్నంచడం, అమానుషం, దారుణమని, వాళ్ళు తాము ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారు, మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, మీరు చేసిన అవినీతి, అక్రమాల,వల్ల మీ అధికారం,పోయి చాలాకాలం అయింది. తస్మాత్ జాగ్రత్త. మీ ఆటలు ఇక సాగవు. మీ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసిన మోసం అందరికీ అర్థం అయింది. మిమ్మల్ని భూస్థాపితం చేసే వరకు తెలంగాణ ప్రజలు నిద్రపోరు. మహా న్యూస్ కార్యాలయం పై దాడి ప్రజాస్వామ్యం పై దాడి అని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ప్రభుత్వం,ఈ దాడి కి బాధ్యులైన,వారిపై,వెంటనే కఠిన చర్యలు,తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దాడిని ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్ సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు,, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,కాంగ్రెస్ సినియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వసూళ్ళకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**నార్సింగి, జూన్ 29 (సిరి న్యూస్) :** పేదోడీ స్వంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, అందుకే ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతోందని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రాజేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా తొలి దశలో 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలుపుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఇంటి నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తొలి దశలో వితంతు, పేద మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారని, ఎలాంటి అవకతవకలు జరగకుండా డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయన్నారు. మండలంలో కొందరు వసూళ్ళకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, నాయకులు, అధికారులు ఎవరైనా లబ్ధిదారుల నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబ్బుల వసూళ్ళకు పాల్పడితే సహించేది లేదని వారించారు. ప్రభుత్వం సత్సంకల్పం తో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నడిపిస్తున్న, పేదలకు లబ్ధి చేకుర్చుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కదారి పట్టించేవారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొలి దశలో ఇండ్లు మంజూరు కాని వారు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఖచ్చితంగా ఇస్తుందని హామీ ఇచ్చారు.



# నర్సాపూర్ జాబ్ మేళాకు విశేష స్పందన

**కౌల్చారం, జూన్ 29 (సిరి న్యూస్) :** నర్సాపూర్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించినట్లు కౌల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ తెలిపారు కౌల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన యువత జాబ్ మేళాలో పాల్గొని కొందరికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు ఆయన తెలిపారు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఎక్కువ సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు రాజారెడ్డి అన్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కౌల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకేనా.!

• పేదల స్థానికుల ఆరోపణ!

**శివంపేట్, జూన్ 29 ( సిరి న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పథకంలో అసమానతలు చోటు చేసుకున్నట్లు పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమున్నా ఇళ్లు లభించక కొందరు నిరాశకు లోనవుతుండగా, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే ప్రాధాన్యం ఇచ్చి ఇళ్లు మంజూరు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా రుస్తుపేట నవీన్ విలేకరులతో మాట్లాడుతూ నిజంగా ఇళ్లు అవసరమున్న మా లాంటి పేదవారిని పక్కన పెట్టి, అధికార పార్టీలో ఉన్న వారికి ఇళ్లు ఇచ్చారు. ఇది ఎంతవరకు న్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.



# మున్నూరు సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక

**మెదక్ ప్రతినిధి, జూన్ 29 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు సంఘం అధ్యక్షుడిగా సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ లోని జల విహార్లో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. మెదక్ జిల్లాకు చెందిన మండల, పట్టణ, మున్సిపాలిటీల కోఆర్డినేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 4 గంటలకు ఓట్లను లెక్కించారు. ఆ తర్వాత ఎన్నికల నిర్వాహకులు ఫలితాలను ప్రకటించారు. సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ తన ప్రత్యర్థి వాసాల వెంకటేశ్వర్లపై 611ఓట్ల మెజారిటీతో గెలిచినట్టు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య పటేల్ జైపాల్ పటేల్ పై 200 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గెలుపొందిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ , పెద్ది పెంటయ్య పటేల్ కు మెదక్ జిల్లాలోని వివిధ మండలాల కోఆర్డినేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. కోఆర్డినేటర్లు కల్లూరి హన్మంతరావు, చింతల రాములు, కుంట నరేష్, పెంటయ్య, శంకర్, మురళి, రాజశేఖర్, సంతోష్, రమేష్, శ్రీనివాస్, వీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్‌టీయూటీఎస్ పట్టణ శాఖ మూకుమ్మడి రాజీనామా

**మెదక్ టౌన్, జూన్ 29 (సిరి న్యూస్) :** అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను మరియు నాయకుల అభిప్రాయాలను తీసుకోకుండా కొంత మంది అభిప్రాయం తోనే పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు అయినటువంటి సుంకరి కృష్ణ ని ప్రాథమిక సభ్యత్వం నుంచి ఏకపక్షంగా తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం నాడు పిఆర్టియు మెదక్ పట్టణ శాఖ ముక్కుమూడిగా రాజీనామాలు చేశారు. మాట్లాడుతూ సుంకరి కృష్ణ ప్రాథమిక సభ్యులు గానూ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా నిస్వార్థంగా సంఘ సభ్యులకు, ఉపాధ్యాయులకు సేవలందించారు. మండల స్థాయిలోని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ,సంఘ బలోపేతానికి ఎంత గానో కృషి చేశారని గుర్తు చేశారు. ఇలాంటి సేవలనందించిన కృష్ణ ని ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించుటను నిరసిస్తూ పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్లోల వీరేశం, తమ్మలి గంగారాం, ఆత్మకూరి రామకృష్ణ, కందునూరి అజయ్, పంతుల కృష్ణ, రజిని, నర్సింలు ప్రాథమిక సభ్యత్వాన్నికి మూకుమ్మడి రాజీనామాలు చేశారు.

# గత బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీలేదు

- సిద్ధిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్ధిపేట జిల్లా, జూన్ 29 (సిరిన్యూస్):** గత పది సంవత్సరాలలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని,ఫోన్ ట్యాపింగ్ లో కల్వకుంట్ల కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ కెసిఆర్ మాటలు నమ్మిన ప్రజలు పది సంవత్సరాల పాటు పాలన అందించేందుకు అవకాశాన్ని ఇచ్చారని..కానీ కెసిఆర్ మాత్రం కల్వకుంట్ల కుటుంబం సంక్షేమం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ నీళ్ల పేరిట కాలేశ్వరంలో లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారని, ఉద్యోగాల కోసం పేపర్ లీకేజీల ద్వారా అమ్ముకున్నారని పలు ఆరోపణలు చేశారు. మీ దాడులకు కాంగ్రెస్ ప్రభుత్వం భయపడదని,దాడులు చేసే వారిపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు,రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ అర్షద్, ఎన్ ఎస్ యు నాయకులు బబ్బు, శ్రీకాంత్, శేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడమాసంలో అమ్మవారికి పూజలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కేవీఆర్



**సిద్ధిపేట జిల్లా, జూన్ 29 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం లో భాగంగా జిల్లా కేంద్రంలోని బురుజు మైసమ్మ కు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నేత కల్వకుంట్ల వంశీధర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బురుజు మైసమ్మ కమిటీ సభ్యులు, కె.వి.ఆర్ సేన సభ్యులు, భక్తులు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# నా వల్ల లాభం ఎవరికి.?

- యాజమాన్యానికి లాభాలు
- అధికారులకు లంచాలు
- నాయకులకు మామూళ్లు
- ప్రజలకు కాలుష్యం
- టీఎస్ఎస్ సీసీడీసీ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై. నరోత్తం

**జహీరాబాద్, జూన్ 29 (సిరి న్యూస్) :** అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐడిఏ ద్వారా బుల్లెట్ కర్మాగారం అని చెప్పి పేద రైతుల దగ్గర నుండి ఫుడ్ ప్రాసింగ్ పేరిట సుమారు 150 ఎకరాలు కేటాయించారు కానీ అందులో అల్లనా పశువదశాలను నిర్మించారు,ప్రక్కనే ఉన్న ఆచార్య వినోబా సేకరించిన భూదాన్ భూములను కూడా ఆక్రమించుకొన్నారు. ఈ పరిశ్రమ పర్యవేక్షణ పశుసంవర్ధక శాఖ,కాలుష్య నియంత్రణ మండలి,మ ఏ పి ఈ డి ఏ,లు పర్యవేక్షించాలి కానీ ఎక్కడా కూడా సరైన పర్యవేక్షణ జరగడం లేదు,గతంలో ఈ పశువదశాలలో రోజుకు 3000ల వరకు పశువులను వదించేవారు ఇప్పుడు రోజుకు సుమారు 1000 వరకు వదిస్తున్నారు దీని వలన చుట్టు ప్రక్కల ప్రాంతంలో పశువుల సంఖ్య భారీగా తగ్గిపోయింది ఒక పశువును వదించాలంటే పశుసంవర్ధక శాఖ డాక్టర్ పశువులను పరిశీలించి ధ్రువీకరించాల్సి ఉంటుంది వ్యర్థాలను నిబంధనల ప్రకారం వదలాల్సి ఉంటుంది,ఇప్పుడు అక్కడ కనుగొంటే కేవలం ఇద్దరు మాత్రమే 1000 పశువులను పరిశీలించి దృవీకరిస్తారు ఇది ఎలా సాధ్యం.దీనిపైన పశుసంవర్ధక శాఖ అధికారులను అడగగా ఇప్పటివరకు స్పందన లేదు అంటే అధికారులు కర్మాగార యాజమాన్యంతో లంచాలు తీసుకొని కుమ్మక్కైనట్లు తెలుస్తున్న ది. కాలుష్యం..వ్యర్థాలను సరిగ్గా పారపోయకుండా కర్మాగారంలో వెలువడిన కాలుష్య జలాలతో వర్షం వచ్చినప్పుడు రాత్రి వేళల్లో వర్షపు నీటిలో వదులుతున్నారు దీని వలన చుట్టు ప్రక్కల గ్రామాలలో భూగర్భజలాలు, ప్రక్కనే ఉన్న నారింజ ప్రాజెక్టు నీరు కలుషితమవుతున్నది పంట పొలాలు పంటలకు పనికి రాకుండా పోతున్నాయి కర్మాగారం నుండి వెలువడే వాయు కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు దీనిని పర్యవేక్షించాల్సిన బాధ్యత కాలుష్య నియంత్రణ అధికారులది,ఎన్నో సార్లు పిర్యాదు చేసిన అధికారులు కర్మాగార యాజమాన్యంతో కుమ్మక్కై లంచాలు తీసుకొంటు చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారు. నారింజ జలాలు కలుషిం ఆవుతున్నాయి దీనిపై ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకివాలి కానీ ఎలాంటి చర్యలు కనబడటం లేదు. కర్మాగారం మొత్తం పరిధి విస్తీర్ణం లెక్క గట్టి మున్సిపల్ అధికారులు ట్యాక్స్ విధించాలి కానీ అది కూడా సక్రమంగా జరగడం లేదు ఇది మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.ప్రతి కర్మాగార యాజమాన్యం తమకు వచ్చిన లాభాలలో 2 శాతం సియస్ఆర్ నిధులు కేటాయించి ప్రజల అభివృద్ధికి కేటాయించాలి కానీ అది ఎక్కడ కనబడటం లేదు. కర్మాగారంలో సుమారు 2000 వరకు కార్మికులు పనిచేస్తున్నారు అందులో 200 మంది మాత్రమే స్థానికులు ఉన్నారు నిబంధనల ప్రకారం 80శాతం స్థానికులు ఉండాలి. స్థానిక భూమి, స్థానిక నీళ్లు, స్థానిక విద్యుత్ వాడుకొంటు వందల కోట్లు సంపాదిస్తు స్థానిక పశు సదంపదను తగ్గించే, కాలుష్యాన్ని వేదజల్లే, స్థానికులకు ఉపాధి కల్పించని కర్మాగారాలు మనకు అవసరం లేదు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్,నాయకులు జి.నర్సింలు, శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి లు ఉన్నారు.



# మీడియాపై దాడి పిరికిపంద చర్య

- డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ. షాబుద్దీన్



**సిద్ధిపేట జిల్లా, జూన్ 29 (సిరి న్యూస్) :** ప్రముఖ మీడియా ఛానల్ కార్యాలయంపై దాడి చేయడం పిరికిపంద చర్య అని,నిరంతరం ప్రజలకు..ప్రభుత్వానికి వారధిగా నిలిచే మీడియాపై బీఆర్ఎస్ గూండాలు దాడి చేయడం సమంజసం కాదని డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. 20వ వార్డు లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ..నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న న్యూస్ ఛానల్ పై దాడి చేయడం బిఆర్ఎస్ గుండాల మూర్ఖత్వమని,బీఆర్ఎస్ నాయకులకు అధికారం,పదవులు కోల్పోగానే మతి భ్రమించినట్టు ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోనే మంచి మంచి విశ్లేషణలు, చర్చలు, వార్తలతో ప్రజల మన్ననలు పొందిన ఛానల్ పై చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి సీతాబాలు,సీనియర్ నాయకులు మెరుగురాజు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుడ్ల అనిల్ పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కుమ్మర్ల తొలి బోనాల జాతర



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 29 (సిరి న్యూస్) :**

కుమ్మర్ల తొలిభోనాల జాతర మహోత్సవంలో పాల్గొన్న చింత సాయినాథ్ పాల్గొన్నారు. సంగారెడ్డిలో కుమ్మర్ల తొలిభోనాల జాతర మహోత్సవం వైభంగా జరిగింది. కుమ్మర్ల సం ఘం జిల్లా అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో ఈ బోనాల జాతర మహోత్సవం నిర్వహించారు. బోనాల జాతరలో ఊరేగింపులో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లికి చింత సాయినాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని ఐబీ నుంచి బోనాల ఊరేగింపు కొనసాగి అస్తబల్ ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.

# ప్రతిఒక్కరూ సేవాతత్వాన్ని అలవర్చుకోవాలి

**గుమ్మడిదల, జూన్ 29 (సిరిన్యూస్) :** సేవచేయాలనే దృక్పథం ప్రతి ఒక్కరిలో ఉండాలని గుమ్మడిదల మాజీ సర్పంచ్ ఇందెల సురేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో సేవాతత్వము అలవర్చుకోవాలన్నారు. తన వంతు బాధ్యతగా సేవ చేయడం మూలానే గ్రామంలో అభివృద్ధి చేయడానికి అందరి సహకారంతో సర్పంచ్ గా అవకాశం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాళ్ల కంటి రవీందర్ రెడ్డి, రాములు గౌడ్, పోర్చుగారి శ్రావణ్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, రవికాంత్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు





• ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హామీ
• పటేల్ గూడా మెట్రో ఎన్ క్లేవ్ కాలనీలో నూతన కమిటీ హాల్ ప్రారంభోత్సవం
• త్వరలో కోటితో సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి, నిర్మాణాల పూర్తి

# కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**పటాన్ చెరు, జూన్ 29 (సిరి న్యూస్) :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ మెట్రోఎంక్లేవ్ కాలనీలో గుడి, మసీదు, చర్చి, నిర్మాణాల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులతో శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి గుడి, మసీదు, చర్చి, నిర్మాణాలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేపాల్ రెడ్డి హామీ ఇచ్చారు, 20 కాలనీలలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సదుపాయం అందిస్తున్నామని మిగిలిన కాలనీ ప్రజల కోసం త్వరలో పైపు లైన్ నిర్వహణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు, నూతన కమిటీ హాల్ లలో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ ప్రతి ఒక్కరి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు భవిష్యత్తులో కాలనీ అభివృద్ధికి అండగా ఉంటామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర్ రెడ్డి, మల్లేష్, మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ రూ. 6వేలకు పెంచాలి

• పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలి
• ఎంపీ ఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 29 (సిరి న్యూస్) :** పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలని, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలనీ, వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 5 నుండి 21 వరకు రాష్ట్ర వ్యాప్త క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యం బస్వరాజు, కార్యదర్శి కొనింటి నర్సిములు తెలిపారు..జూలై 5 న రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, జులై 7 నాడు జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. జులై 10న రాష్ట్ర కేంద్రంలో రాజకీయ పార్టీలు, వికలాంగుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. జూలై 21 న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది.స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ లను ఏర్పాటు చేయాలి.వికలాంగుల కార్పొరేషన్లో క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం ఉద్యోగలను ప్రకటించి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 లకు వెంటనే పెంచి అమలు చేయాలి. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త క్యాంపెయిన్లో వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# ఘనంగా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

• సమాజానికి నాయీబ్రాహ్మణుల సేవలు మరువలేనివి
• యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్):** సమాజంలో ప్రగతిలో తొలి ఆయుర్వేద వైద్యులుగా, మంగళ వాయిద్య కళాకారులుగా, క్షురక వృత్తి దారులుగా, ఉద్యోగస్తులుగా, సమున్నతంగా సేవలు అందించిన నాయీ బ్రాహ్మణులకు ఈ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని భారతీయ విద్యా మందిర్ స్కూల్లో నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం నాయకులు సుకుమార్ అధ్యక్షతన నిర్వహించిన నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూన వేణు గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాచీన కాలం నుండి అందరికీ ఆరోగ్యం సౌందర్యాన్ని అందించిన ఘనత నాయి బ్రాహ్మణులకు చెందుతుందని గుర్తు చేశారు. నాయి బ్రాహ్మణులు సంఘటితమై ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి పని నాయి బ్రాహ్మణుల చేతుల మీదుగా నిర్వహించడం మంగళకరమని గుర్తు చేశారు. అనంతరం నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో విషయ పరిజ్ఞానం కలిగిన వాడు నాయి బ్రాహ్మణుడని అన్నారు. ప్రతి గ్రామంలో నాయి బ్రాహ్మణులు ఉన్నప్పటికీ సరైన గుర్తింపుకు నోచుకోవడం లేదన్నారు. క్షౌరవృత్తిని చేస్తూ ఎన్నో అవమానకర సంఘటనలకు గురవుతున్నారని తెలిపారు. నాయి బ్రాహ్మణులు ఎదుగుదలకు ఉన్నత చదువులు బంగారు బాట వేస్తాయన్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ ను ఆదర్శంగా తీసుకొని స్థానికంగా నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం నాయకులు నాగభూషణం, దత్తాత్రి, సత్యం, రాజారాం, కిరణ్, నర్సింలు, రామ్ కిషన్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు మాణిక్ ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, కార్యదర్శి శ్రీశైలం, యువత కార్యదర్శి రాము ఉపాధ్యక్షులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హత్నూర, జూన్ 29 (సిరిన్యూస్) :** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 సంవత్సర పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మల్కాపూర్ సమీపంలో ఉన్న వి ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. అప్పట్లో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు. పూర్వ ఆత్మీయులు , స్నేహితులు 20 సంవత్సరాల తరువాత ఒక దగ్గరికి చేరుకొని వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోశం వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ఘనంగా ఫైజల్ అహ్మద్ జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 29 (సిరి న్యూస్) :** టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైజల్ అహ్మద్ పుట్టినరోజును సంగారెడ్డి జర్నలిస్టులు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐబి లో జరిగిన కార్యక్రమంలో ఫైజల్ అహ్మద్ ద్వారా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పూలదండలు వేసి శాలువాతో సత్కరించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ సిద్ధిఖ్, రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్,మసూద్ ఇంతియాజ్,డేవిడ్, అన్వర్, విల్సన్, రాజు, మతీన్, రాజు, మురళి, హాజీ, మిన్ హాజ్, దయానంద్, శ్రీనివాస్, షౌకత్ అలీ, అబ్బు, సంతోష్, కృష్ణ ,సతీష్, సాయి , శ్రీకాంత్, మల్లేశం, నాగేందర్, ఆమీర్, యూసఫ్, లడ్డు, తదితరులు పాల్గొన్నారుటీఎస్జేఎస్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అలీ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్ హష్మీ వేడుకల్లో పాల్గొని శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఫైజల్ అహ్మద్ ఆధ్వర్యంలో తమ యూనియన్ అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి ఫైసల్ అని కొనియాడారు. ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటూ అందరి సంక్షేమాన్ని కాపాడే నాయకుడు అని పేర్కొన్నారు. టీఎస్జేఎస్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అలీ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్ హష్మీ వేడుకల్లో పాల్గొని శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# జులై 21న పటాన్ చెరువులో బోనాల పండుగ


**పటాన్ చెరువు, జూన్ 29 (సిరి న్యూస్):** ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాలను పటాన్ చెరువు పట్టణంలో జులై 21వ తేదీ సోమవారం నిర్వహించేందుకు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై ఆదివారం ఉదయం పటాన్ చెరువు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్, ఎం డి ఆర్ యువసేన బాధ్యులు మాదిరి పృథ్వీ రాజ్ లు ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 21వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

• గురువులకు సన్మానం



**సదాశివపేట, జూన్ 29 (సిరిన్యూస్) :** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అంటూ సదాశివపేట పట్టణంలో1978-79 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎంజి బ్యాంక్ ఎట్ హాల్ లో విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని గోనె శంకర్, బుచ్చప్ప, రవి, గడిల సురేష్ల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చదువులు నేర్పిన గురువులు ప్రభాకర్ బోడగామ శ్రీశైలం సార్ లను ఆహ్వానించి జ్యోతి ప్రజల కార్యక్రమం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం గురువులను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ 46 సంవత్సరాల క్రితం చదువు నేర్పిన గురువులను సన్మానించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎక్కడున్నా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్గనైజర్లు మాట్లాడుతూ మేము ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పిలవగానే వచ్చిన స్నేహితులకు వారి సతీమణులకు ఆత్మీయ సమ్మేళన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుల్జారాం సింగ్, విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి., రమణ, రమేష్, వెంకటేశ్వర్లు, రాహుల్, దేవదాస్, పెంటయ్య, టి చంద్రశేఖర్, చంద్రసేనుడు, బిట్ల రాజు, మల్లన్న, హరి శంకర్ గౌడ్త, తదితర మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.



# సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణం ప్రారంభం

**అమీన్ పూర్ జూన్ 29 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సాయిరాం కాలనీలో సొంత నిధులతో నిర్మించిన సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణాన్ని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, ఇందుకు కృతజ్ఞతగ కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నా వంతు కృషి చేయడం నా బాధ్యత అని ఈ ముఖద్వారం మీ అందరికీ ఉపయోగకరంగ కాలనికి శోభను తెచ్చేలా ఉండాలి అని, కాలనీలో అభివృద్ధి కోసం ఎల్లప్పుడు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్, తోపాటు కాలనీవాసులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మార్కెట్ తైబజార్ టెండర్లను రద్దు చేయాలి

• హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

**పటాన్ చెరువు జూన్ 29 (సిరి న్యూస్) :** ఇస్నాపూర్ మున్సిపల్ మార్కెట్ కు నిర్వహించిన తైబజార్ టెండర్లను రద్దు చేసి తిరిగి వేలం నిర్వహించాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్, డప్పు అరవింద్ లు ఇస్నాపూర్ మున్సిపల్ కమీషనర్ శ్రీహరికి ఆదివారం నాడు వినతి పత్రం సమర్పించారు. రసీదులు ఇవ్వకుండా వ్యాపారులను భయ భ్రాంతులకు గురిచేస్తూ, నిర్ణయించిన రుసుము కంటే అధిక మొత్తంలో టెండర్ దారులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది ముమ్మాటికి తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 187(3), 273 ఉల్లంఘనే అని అన్నారు. టెండర్లను రద్దు చేసి తిరిగి నిర్వహించడమే కాకుండా గుత్తెదారు ని బ్లాక్ లిస్టులో చేర్చాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ లో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లను పొందుపరచాలని కోరారు. పేద, మధ్యతరగతి, ప్రజలు ఎక్కువగా నివాసం ఉండే ఈ ప్రాంతంలో తైబజార్ అధిక వసూళ్లు చేయడం వల్ల ఈ భారం పరోక్షంగా ప్రజల పైనే పడుతుందని మెట్టు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులు సమగ్ర కుటుంబ సర్వే చేసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

• రాబోయే ఎన్నికల్లో మా కార్యచరణ ప్రకటిస్తాం

• లేదంటే మా సత్తా ఏమిటో నిరూపిస్తాం, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్రం మొత్తం చెల్లించాల్సిన అమౌంట్ కేవలం ప్రతి జిల్లాకు గరిష్టంగా 2 కోట్లు లెక్కన రాష్ట్ర మొత్తం చెల్లించాల్సిన అమౌంట్ కేవలం, 50 నుంచి 60 కోట్ల మధ్యనే ఉంది. కానీ సర్వే చేసి 7 నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు అట్టి అమౌంట్ యొక్క నిధుల విడుదల జాడ కనిపించడం లేదు.. ఇందులో ప్రధానంగా ఎస్ జి టి, ఉపాధ్యాయులు ఉన్నందుకు ఏ ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు కూడా పట్టించుకోవడం లేదు అని ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా చర్చ, ఉమ్మడి మెదక్ జిల్లాలో మెదక్ లో బకాయిలు చెల్లించారు. సంగారెడ్డి జిల్లాలో మాత్రం వికారాబాద్ జిల్లాలో బకాయిలు చెల్లించారు. సంగారెడ్డి జిల్లాలో మాత్రం బా కాయలు చెల్లించలేదు, వెంటనే బకాయిలు చెల్లించాలని లేకపోతే రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మా సత్తా ఏమిటో చూపిస్తామని ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.